అంటాడు వేదమూర్తి.

"చెప్పేందుకు ఒకరోజు చాలదు. భలే నాటకాలమనిషి. ఒక రోజు రాత్రి ఏమయిందనుకున్నావ్. ఏమండీ శుక్రవారం రాత్రేనా?" అని శ్రీబాబు ఆగ్నేయశర్మనుద్దేశించి అడుగుతోంటే, వేదమూర్తికి విసుగువచ్చింది. కథలో ఏ రోజు రాత్రికి అన్న చిన్న విషయానికి ప్రాముఖ్యం ఇవ్వడం శ్రీబాబు తెలివితక్కువ. ఆ విసుగులో దెప్పుతూ నొక్కి "శనివారం రాత్రి. ఏ రాత్రయితేం? చెప్పు. ఊ." అన్నాడు వేదమూర్తి.

"బాగా పొద్దుపోయి ఉంటుంది. ఊరు మాటుమణిగింది. మేము నిద్రపోతున్నాం. మా ఆవిడ ఖంగారుగా లేపింది; ఎదురింటి వాళ్ళింట్లో ఎవరో ఏడుస్తున్నారని. నిజమే. ఎవరో ఓదారుస్తున్నారు కూడా. ఏమిటీ రాత్రివేళ అనుకున్నాను.

'ఊరుకో శాంతా! ఏమిటే ఆఘాయిత్యపు మాటలు? ఊరుకో! ఛ. తప్పు కాదు. ఎవరయినా వింటే నవ్వుతారు' ఎవరివీ మాటలు? ఎవరు ఈ శాంత? ఆ అఘాయిత్యపు మాట లేవిటో. నాకు అంతుపట్టలేదు. ఉండబట్టలేక ఆగ్నేయశర్మగార్ని లేపాను. సరే తర్వాత కాస్సేపటికి అర్థమయ్యింది. ఆ ప్రబుద్ధుడు రాత్రి పన్నెండు గంటలకు నవలా సాహిత్యంలో మునిగిపోయాడని!"

"ఆ! బాగుంది." వేదమూర్తికి మంచి ఉత్సాహంగా ఉంది.

"ఆ అబ్బాయి భలే చిత్రమయినవాడులే. బాత్ రూమ్ సంగీతం వినితీరాల్సిందే. నీళ్ళు పోసుకుంటూ అన్ని ట్యూన్లు పాడేస్తాడు. నీళ్ళు పోసుకుంటూ, పోసుకుంటూ...ఏదో గుర్తుకువచ్చి...ఖయిస్ లా పెడ్తాడు మొహం. మరోమాటు దేవదాసు అయిపోయి కనపడని ప్రేయసిని గీతికలతో పిలుస్తాడు బాధగా!"

"ఎప్పుడూ ఆ కిటికీదగ్గరే మకాం. వీధిని పోతున్న ఏ పశువూ అతని దృష్టిలోంచి తప్పించుకోలేదు. ఇంకా చెపితే బోల్డు కథుంది."

"చెప్పరయ్యా!"

ఒక్కమాటు అతిచిత్రమయిన విషయం జ్ఞాపకం తెచ్చుకున్నట్లు, సాదాగా ఉన్నవాడల్లా ఫక్కున నవ్వుతూ సుడులు తిరిగాడు. వేదమూర్తికి, ఆగ్నేయశర్మకి అర్థం కాక తికమకపడ్డారు.

"విషయం చెప్పనివ్వరయ్యా! నీ నవ్వు బంగారంకానూ!" అని శ్రీబాబును వేదమూర్తి అంటూంటే ఇంకా నవ్వుతూనే...

"భలే జీవాంతకుడులే!"

"ఏమిటసలు కథ!"

"ఆగ్నేయశర్మగారికి కోపం వస్తుంది." ఫక్కుమన్నాడు శ్రీబాబు.

"కోపం రాదు. పాడురాదు. చెప్పు."

"మొన్న సెలవల్లో వాళ్ళ రెండోవాడు కిష్టుడులేడూ! వాడు సైకిలు నేర్పుతుంటానన్నాడు." మళ్ళీ ఇహీ ఇహీ మన్నాడు.

"ఓ! అదా!" అని ఆగ్నేయశర్మగారు పేలవమయిన నవ్వు నవ్వి, వెంటనే కోపం తెచ్చుకొని..."వెధవ తెలివి. అంతే. అంతకన్న ఏంలేదు. ఎందుకూ?" అని నసిగారు.

"బాగానే ఉంది. మీ ఇద్దరూ నన్ను ఇరుకున పెడుతున్నారు. చెప్పు చంపక" వేదమూర్తికి విషయం అర్థంకాక బాధగా కూడా ఉంది.

శ్రీబాబు నవ్వు ఆపుకుని చెప్పడం మొదలు పెట్టాడు.

"వెన్నెల రాత్రులులే. కిష్టుడికి సైకిలు నేర్పుతున్నారు శర్మగారు. ఏదో తంటాలు పడుతున్నారనుకో పాపం. ఈ గదికుర్రాడు భలేవాడులే." మళ్ళీ నవ్వులో పడ్డాడు.

"ఆ నవ్వేమిటి? ఆ ఇదేమిటి? ఏమిటి భలేవాడు? భలేవాడు ఏలే!" వేదమూర్తికి కోపం కూడా వచ్చింది.

"నేను చెప్పలేనండి. అయ్య బాబోయ్! ఓరి, పీడిగుంప తెగ?" మళ్ళీ మెలికలు తిరిగిపోతున్నాడు శ్రీబాబు. నవ్వుకట్టలు తెంచుకువస్తోంది శ్రీబాబుకు.

"నువ్వు చెప్పకు నాయనా! ఏక హైరాన పడిపోతున్నావ్." తన నవ్వులో వేదమూర్తికి నరకం చూపిస్తున్నాడు శ్రీబాబు.

"అదికాదు మరి! మీరు చెప్పగలరేవిటి? ఆపశంగా..." మళ్ళీ నవ్వుతూనే..."ఆ కుర్రాడు సైకిలు నేర్పే పద్ధతి చెప్పాడు శర్మగారికి."

"ఏమిటూ పద్ధతి?"

"ఎక్కడా నవ్వడు చూడు. భలే చమత్కారాలు నేర్చినవాడు. ఓరి వీడి తెలివి ఇది గాను. అతిగాడంటాడూ, సైకిలుతొక్కడం పెద్ద కష్టంగాదు. అది శారీరకం. ముందు బాలెన్సు నేర్పాలి. అందులోనే ఉంది అంతా! అది మొదలుపెట్టండన్నాడు. శర్మగారికి నచ్చింది."

"నచ్చడం కాదు. ఎందుకూ..." అంటూ ఏదో చెప్పబోయారు శర్మగారు.

"సర్లెండి. చెప్పు;" వేదమూర్తి ఉత్సాహం చెప్పనలవి కాదు.

"ఏమన్నాడనుకున్నావ్. కిష్టుణ్ని వెనక సీటుమీద కూర్చొని హాండిల్ బార్ పుచ్చుకోమన్నాడు. శర్మగార్ని సీటుమీద మామూలుగా కూర్చొని తొక్కమన్నాడు. ఆగ్నేయశర్మగారి దిప్పుడు శారీరక పరిశ్రమ. దానికి నేర్పు అవసరంలేదు. కిష్టుడిది మొదడు నేర్పులో కూడుకొన్నది."

"ఆ! ఆ!" ఏం జరుగుతుందో ఊహించుకోగలిగాడు వేదమూర్తి.

"సైకిలుతో సహా పాలయ్యగారి పెద్దరాతిగోతిలో ఉన్నారు మరునిముషంలో. పాపం మాటలెందుకు? ఆ అబ్బాయే వాళ్లని పైకి తీసుకువచ్చాడు."

వేదమూర్తి పకపకమంటూ నవ్వాడు. ఆ నవ్వులలో ఆగ్నేయశర్మగారు ఇరుక్కుపోయి గదికుర్రాడిమీద తగని కోపం వచ్చింది.

ఇంతలో గదికుర్రాడు వచ్చాడు. వేదమూర్తి అతణ్ణి పరీక్షించాడు. ఆగ్నేయశర్మ చురచుర చూసారు. శ్రీబాబు సన్నగా, ఉత్సాహపూర్వకమైన చూపులను ప్రసరించాడు ఆ అబ్బాయి మీద. వీలుంటే శ్రీబాబు, ఆ అబ్బాయిని తన కౌగిలిలోకి తీసుకొని తల నిమురాలని కూడా వుంది—"ఇంత

అమృతసంజీవినీ మాత్రలు

గర్భిణులు ప్రసవించువరకు సేవించిన సుఖప్రసవము, ఆరోగ్యసంతానము కలుగును. నేవిళ్లు, నిస్త్రాణ, పాలిపోవుట నివారించి ఉత్సాహము, నరముల పటుత్వము కలుగజేయును. వెలరు రు 3.

ఉదరాంతకి

చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు సమస్త అసాసలు నివారించును. అజీర్ణము, కడుపుబ్బరము, ముక్కుచు విరేచనములు నివారించి, బలము, రక్తవృద్ధి కలిగించును. వెలరు రు 2.

బాలాజీర్ణవటి

8 సం॥లు దాటిన పిల్లలకు తరచు కలుగు అజీర్ణము, కడుపుబ్బరము, నీళ్ళ విరేచనములు తెల్లగా పాలిపోవుట, క్రమముగా కృశించుట హరించి రక్తవృద్ధి, బలము కలిగించును. వెలరు రు 1.

శతమూలికాది లేహ్యము

ఇది సుఖ మేహ వ్యాధులు, ఎరుపు, తెలుపుమచ్చలు, బగ్గలుమాన్పి రక్తము వృద్ధిపరచి బలము, నరముల పటుత్వము కలిగించును. స్త్రీలబహుతుబాధలు, అమిత నొప్పి నివారించి తప్పక సంతానము కలుగజేయును. లోహాభ్రకసింధూరముతో తు. 40 రు 18.

శ్రీ భుజంగరావైద్యశాల,
తాళ్ళరేవు, తూర్పుగోదావరి.

★ గది అబ్బాయి ★

తెలివి ఎలావచ్చింది బాబూ నీకు!" అంటూ.

"ఇదుగో చూడు అబ్బీ!" అన్నారు ఆగ్నేయశర్మ.

కుర్రాడు ఠీవిగా మెట్లెక్కి వీధి అరుగు మీదున్న గదివైపు పోబోతున్నవాడల్లా ఆగి వెనక్కు తిరిగాడు. వేదమూర్తి, శ్రీబాబును చూస్తూ—

"ఏమిటీ ఈ పచ్చీసు?" అని ఖంగు మన్నాడు. అవతల అరుగుమీదున్న శ్రీబాబు

"బాబుగారు ముద్దుగా అలానే పిలుస్తారు," తిరిగి అన్నాడు శ్రీబాబు. గది కుర్రాడికి అర్థం అయ్యింది. ఆగ్నేయశర్మ తనమీద దండయాత్రకు సరిహద్దులో సైనిక స్థావరాలను ఏర్పాటు చేశాడని క్షణం ఆలోచించి కళ్ళు చిట్లించి "ఆ!" అన్నాడు.

"నువ్వు ఈరోజునే గది ఖాళీచేయాలి" అని త్రుంచి అన్నాడు ఆగ్నేయశర్మ.

"ఖాళీ చేస్తాను అన్నది నిజం. ఏరోజు అనేది చెప్పలేను." శ్రీబాబు అభిమానంగా చూసాడు ఆ అబ్బాయిని "సెభాష్!" అన్నట్లు.

"ఈరోజే! వీల్లదు"

"అంటే?"

పాకం ముదిరింది. శ్రీబాబుకు ఇది పట్టయిన సీను. వేదమూర్తి కలుగచేసుకొని—

"అలా అంటే ఎలా? మనకి మర్యాదగా ఇల్లిచ్చినపుడు, మనల్ని వారు అడిగినపుడు మనం మర్యాదను పాటించడం ధర్మం" వేదమూర్తి శ్రీబాబు వైపు చూసాడు "ఎలా చెప్పాను?" అన్నట్లు. శ్రీబాబు అబ్బాయివైపు చూసాడు "దీనికి నీ సమాధానం?" అన్నట్లు. ఆ అబ్బాయి ఒక్కమాటు ఆగ్నేయశర్మను చూసి వెంటనే వేదమూర్తి నుద్దేశించి... "చూడండీ! మర్యాద గురించి కొద్దో, గొప్పో, నాకూ తెలుసు, అదే తిరిగి అంటున్నాను. వెళ్ళమనడంలో కూడా మర్యాద చూపించవలసిన అవసరం మీకూ ఉంది, నానుండి మీకు మర్యాద కావలసినపుడు." శ్రీబాబు వెంటనే చూపుడువేలుతో తన తొడపై గట్టిగా కొట్టుకొన్నాడు 'అదీ సంగతీ' అన్నట్టు! ఇలాంటి బిగువైన సన్నివేశాలు అరుదుగా వస్తాయి. అప్పుడే ముగింపు తెగింపుతో తెగకుండుగాక! అని కూడా అనుకొన్నాడు శ్రీబాబు.

శ్రీబాబు కలుగచేసుకొని ... "వారు పెద్దలు" అన్నాడు ఆ అబ్బాయితో.

"మేము చిన్నలం కదండీ" ఈమాటలు అంటూ కళ్ళు చిట్లించాడు. శ్రీబాబుకు పచ్చి వెలక్కాయ కంఠాన పడ్డది. మరొకరు ఇలా చెప్పతున్నట్లు వెక్కిరింపుగా అని ఉంటే, కోపించలేకపోయినా సహించి ఉండేవాడు కాదేమో! గది అబ్బాయి పూర్తిగా నచ్చాడు తనకు. ఎందుకు...? ఎదురింటి శర్మగారికి ఒక 'సమస్య' కావడమే. రోడ్డుమీద అరటిపండు తొక్క మీద కాలు అప్రయత్నంగా వేసి జారిపడిన అమ్మాయికి వచ్చినంతపని! చూచిన పదిమందికీ, కడుపుబ్బ నవ్వు పుట్టించే సమయమది. శ్రీబాబు ఊదాడు నివురుని!

"అది కాదు పంతులూ, వారు మనకి గది ఇచ్చారు."

మేము గది పుచ్చుకొన్నాంఅని ఉండవలసిందసలు. అలా అనక

"ఊ! అయితే?" అన్నట్లుచూసాడుగది కుర్రాడు.

"నువ్వు అట్లా అంటే మేము ఏమి చెపుతాం?" అన్నాడు శ్రీబాబు తమకి చెప్పవలసిందింకేం లేదన్నట్లు. శ్రీబాబుకు, ఆగది కుర్రాడు అలాగే, ఆ ధోరణిలోనే ఉండాలి. పైకి శర్మగారిపక్షం!

ఆగ్నేయశర్మగారికి పరిస్థితిని ఓపికతో ఎదుర్కొనే సహనం నశించింది. ఆయన ఏదో అనడానికి అన్నట్టుగా...."ఎందుకూ!" అని సాగదీశారు. ఆయన, పెద్ద... పంచె ఎగగట్టి కుర్రవెధవమీదకి దుముకుతాడన్నట్లు, అంతవరకు వ్యవహారం పోనవసరం లేదన్నట్లు, వేదమూర్తి కూర్చున్నవాడల్లా లేచినుంచొని "ఏమండోయి... అతగాడికి లేకపోతే మీకులేదా ఏమిటి? మీ రూరుకోండి" అని కసిరిపారేసాడు శర్మగార్ని. శ్రీబాబు, చంటికుర్రాడు బొబ్బోసుకొని అన్నం తింటున్నట్లు పెట్టాడు మొహం సరదాగా!

ఆగ్నేయశర్మగార్ని ఊరుకోమనడమే ప్రోత్సాహం ఇవ్వటం. అందుకే ఆయన కోపంగా అన్నారు. "ఊరుకోవడం కాదు. ఎందుకూ" అని ఇంకా ఏదో చెప్పబోతుంటే శ్రీబాబు శర్మగారి మాటలకు అడ్డువచ్చి.

"అవన్నీ ఎందుకు గాని.....సామరస్యంగానే పరిష్కరిద్దాం." అని గది అబ్బాయి వైపు తిరిగి..."చూడుపంతులూ!"

"ఏం" అన్నట్లు చూసాడు. 'ఓరి వీడిల్లు బంగారంకాను!' మాట్లాడితే కరవబోతున్నాడు అని సంతోషంగా శ్రీబాబు అనుకొని ఊరుకొన్నాడు.

వేదమూర్తి..."చూడు పంతులూ! విషయం తెలిసింది. నీవు ఖాళీచేస్తానంటున్నావు. అవునామరి. అది సబబే!"

"అయితే ఏది సబబుకాదు?" ఆగ్నేయశర్మగార్ని చూస్తూ తార్కికంగా ప్రశ్నించాడు. ఆగ్నేయశర్మగారు వేదమూర్తివైపు "చూడు వీడి వరస" అన్నట్లు చూసాడు. వేదమూర్తి, 'వీడితో, బోనులోఎక్కి మాట్లాడినట్లు మాట్లాడవలసి వస్తోంది' అనుకొన్నాడు. శ్రీబాబు ఇహిహి అన్నాడు.

ఆగ్నేయశర్మగారు తట్టుకొని... "మరి నాదా సబబుకాకపోతే?" వేదమూర్తి నుద్దేశించి అన్నాడు.

వేదమూర్తి యాదాలాపంగా పెట్టిన ముడి చిక్కుముడిఅయి ఊరుకొంది. దాన్ని విప్పలేక..."అది కాదండీ..,ఇదుగో చూడు అబ్బీ! నువ్వు ఖాళీచేస్తా నంటున్నావు."

"ఎప్పటినుంచి?" ఆగ్నేయ శర్మగారు ఉడికిపోతూ అన్నాడు.

"మీరు ఖాళీ చెయ్యమన్నప్పటినుంచి." తాపీగా అన్నాడు అబ్బాయి.

చంపావు పో అని మనసులో అభినందించుకొని మళ్ళీ తొడ చరుచుకున్నాడు శ్రీబాబు. తాను ఏ[illegible] మాట్లాడాలన్నట్లు..

"శర్మగార్ని అలా ఇబ్బందిపెట్టడం..." అని నసిగి వెంటనే గబగబ "మంచిదికాదు." అనేస్తూ ఆగ్నేయశర్మగార్ని చూసాడు.

ఆగ్నేయశర్మగారు "నాకు అవి అన్నీ పనికిరావు." అని ఇంకా ఏదో అనబోతుండగానే వేదమూర్తి కలుగచేసుకొని...

"ఆయనతో ఏంగాని..." అన్నాడో లేదో...వెంటనే తార్కిక పరిజ్ఞానం గలిగిన తార్కికుడులా అడ్డొచ్చి...

"మరి మీతోనా?"

శ్రీబాబు ఫక్కుమన్నాడు. వేదమూర్తి పేలవమయిన నవ్వు నవ్వాడు. ఆగ్నేయశర్మగారు ఉడుకుబోతుతనంతో కుమిలిపోతున్నాడు.

వేదమూర్తి, ఆ గది కుర్రాడిస్తున్న 'చేదు మాత్రల్ని' ఎలాగో మింగుతూ, తిరిగి కలగచేసుకున్నాడు.

"నీవు అనే మాటలు మరీ చిన్న పిల్లాడు మాట్లాడుతున్నట్లున్నాయి. గది యెప్పుడు ఖాళీ చేయగలవో చెప్పమంటున్నాను."

"గది దొరకాలా!" అన్నాడు గది కుర్రాడు.

"అంతవరకూ వీలుండదన్న మాట! ఎందుకూ..." అని ఉరిమి అన్నాడు ఆగ్నేయశర్మగారు.

"మీ రూరుకోండి" అని శ్రీబాబు అన్నాడు. వేదమూర్తి వెంటనే...

"అవునా మరి. కాస్త వీలైనంత తొందర్లో చూడు. ఒక వారం సరిపోతుందనుకుంటాను." ఈ సారి కుర్రాణ్ణి అడగలేదు.

(47-వ పేజీ చూడండి)

అబద్ధం చెప్పటానికి భయపడింది. అది, "వాళ్లు చెప్పింది నిజమే" అన్నట్టు తల ఆడిస్తూ, "కాదు" అన్నట్టు తోక అడ్డంగా ఆడించింది.

ఇది చూచి శివుడికి అనుమానం కలిగింది. ఆయనదివ్యదృష్టి వల్ల అంతా గ్రహించేశాడు. బ్రహ్మ చేసిన మోసం ఆయనకు అర్థమయింది.

ఇంతలో విష్ణుమూర్తి, శ్రీశైలంలో శివుణ్ని పూజించటం పూర్తిచేసి అక్కడికి వచ్చాడు. శివుడికి ఆనందమయింది. "బ్రహ్మ విష్ణులలో విష్ణువే నిస్సందేహంగా గొప్పవాడు," అని తీర్పు చెప్పి వాళ్లిద్దరినీ శివుడు వారి వారి లోకాలకు పంపేశాడు.

బ్రహ్మ ప్రేరేపణకు లొంగి తనకు దొంగసాక్ష్యం చెప్పినందుకు మొగిలిపువ్వుమీదా, నందిమీదా శివుడు ఆగ్రహం చెందాడు. "ఈనాటి నుండీ నువ్వు నాపూజకు పనికి రాకుండా పోవుదువుగాక," అని మొగిలిపువ్వును శపించాడు.

"నువ్వు తలఆడించి అబద్ధం చెప్పావు. తోక ఆడిస్తూ నిజం చెప్పావు. కాబట్టి ఇకనుంచీ నా సమక్షంలో నీతల అపవిత్రంగానూ, తోక పవిత్రంగానూ వుండిపోతుంది," అని నందిని శపించాడు.

అందుకనే, మొగిలిపువ్వుతో శివుణ్ని పూజించరాదనీ, శివాలయంలోకి వెళ్లినప్పుడు నంది తోకమీద కన్ను ఉంచి శివుణ్ని దర్శించాలనీ పెద్దలు అంటుంటారు. ★

మగవాడి బిడియం

(28-వ పేజీ చూడండి)

అన్నట్టు మరచాను. అతని అత్తవారిది హైదరాబాదే.

ఆమె "బంగారపు గాజులకి అలంకారంగా వున్న చెయ్యి"ని పైకెత్తి లేత వేళ్ళతో చిన్ని గడ్డాన్ని నొక్కుకుంది. 'ఆఁ సరేగాని అదేం భోజనమండీ? నాకు గాభరా ఎత్తుకొచ్చింది. కారం చస్తుందేమోనని ఎంత నెయ్యి వేసినా మంచినీళ్ళ గ్లాసులు ఖాళీచెయ్యడం తప్పితే ఒక్క ముద్ద నోట్లో పెటుగున్నారు కాదు. పైగా అంత సిగ్గేమిటండీ, ఈ నెల్లూర్ళు ఇలాగే తిన్నారా ఏమిటి? మళ్ళీ గుమ్మం దాటకుండా నాకు బుద్ధొచ్చేలా చేశారు. అమ్మో రాత! తినడం కూడా చేతగాని మొగాళ్లు దొరికారు' అని "ఆ కలకంఠి తియ్యగా" మెత్తగా చీవాట్లు వేసింది. "ఆచరణ కమలాలు సాగిపోతూ వుంటే"- అంటే ఆమె మేడ దిగిపోతూవుంటే-'ఆఁ!' అని నోరు తెరుచుకుని కూర్చున్నాడు శాస్త్రి.

ఇంతలో దగ్గరలోనే ఒక కోకిలకకంఠం కిలకిల నవ్వింది. తటాలున తలవాల్చేశాడు మగవాడు! ★

గది అబ్బాయి

(32-వ పేజీ తరువాయి)

వెంటనే ఆగ్నేయశర్మగారితో "ఏం శర్మగారూ. మీకు సమ్మతిమేనా?"

"ఒక పెద్దమనిషి చెప్పుతున్నప్పుడు నేనెప్పుడూ కాదన్ను" అన్నారాయన. పోతే గది అబ్బాయిమాట. అతను కొంత ఇరుకున పడ్డాడు. తను కోరకపోయినా, మధ్యవర్తిత్వం వహించిన పెద్దమనిషిమాట తాను కాదంటే బాగుంటుందా? ఒక క్షణం ఆలోచించాడు. వేదమూర్తి గది అబ్బాయిని "నువ్వేం చెప్పతావన్నట్లు" చూసాడు. ఆ అబ్బాయికూడా అంగీకరించాడు.

రెండు రోజులు పోయాక అర్ధరాత్రివేళ గదికుర్రాడు ఉన్నట్లుండి కెవ్వుమన్నాడు. ఆ వీధి వీధంతా పోగుబడ్డారు. ఆ గది కుర్రాడు పులి ఎదురైన మేకలా చూసాడు. ఆగ్నేయశర్మగారేమిటన్నారు. మాట్లాడ్డు. చేతి సౌంజ్ఞలచే అడిగాడు శ్రీబాబు. దానికీ సమాధానం లేదు. 'గాలిదోషం'గా నిర్ణయించారు చేరినవారంతా. ఆ అబ్బాయికి విశ్రాంతి అవసరం అని నిర్ణయించారు.

నాలుగురోజులు పోయాక తిరిగి మళ్ళీ కెవ్వుమన్నాడు — ఆ గదికుర్రాడు. కెవ్వుమనడంతోనే, అప్పుడే వీధిలోకి వచ్చిన శ్రీబాబు "అయ్య బాబోయి!" అని అరిచాడు. ఇంకేం! గాలిదోషం పూర్తిగా నిజం!

మర్నాడుదయమే కాళీ చేసాడు గది కుర్రాడు. ఆ గది ఇప్పటికీ ఖాళీగా రోడ్డుకేసి చూస్తూనే ఉన్నది. అడపాతడపా శ్రీబాబు అర్ధరాత్రివేళ కేకలు పెడుతూ కే ఉన్నాడు. ఇవతలకు రావడానికి హడలిపోతున్నాడు శ్రీబాబు. మనసులో ఆగ్నేయశర్మగారి ఇల్లు చూస్తూ "వెధవకొంప" అనుకుంటూ ఉంటాడు అప్పుడప్పుడు! ★

సంస్కర్త

మనం చెప్పగలమా చెప్పండి? ఆ అమ్మాయిని సంప్రదించి, చెపుతా..." అంటూ సాగిపోయింది.

మాష్టారికి 'ఎంత అమాయకులండి మీరు' అనేమాటలు చెవుల్లో గింగురుమన్నయ్. "అవునేమో? స్త్రీలతో విషయాలు!" అనుకొన్నారు.

అనుకొన్నదానికంటె, ఈ సమస్యా పరిష్కారం చాల ఆలస్యమైపోయింది. ఈమధ్యలో మరెన్నో విపరీతసంఘటనలేర్పడ్డయి; సమసిపోయాయి.

* * *

వెంకయ్యగారికూతురు, దాసుమీద మనసు మార్చుకొని – సుశీలమ్మగారు అడిగినప్పుడు దాసెవరో తనకు తెలియదని, తనకు మేనరికం, పూర్తిగా యిష్టమని చెప్పేసింది. ఈవిషయం విన్నదాసు – సమాజంమీద, స్త్రీలమీద, జీవితంమీద పట్టరానంత ద్వేషంతో తల్లి వారించినా వినకుండా సన్యాసుల్లో కలుస్తానంటూ వెళ్ళిపోయాడు. సీతమ్మగారు లబోదిబో మన్నారు.

ఇందటి దారుణ విషాద సంఘటనకే, అందరూ విచారాశ్చర్యాలు పొందుతుంటే- మరో మహాదారుణ సంఘటన రామాపురంలోని ఆ బాలగోపాలాన్ని చకితుల్ని చేసింది. పది ఏండ్లనాడు రామాపురం చేరిన అవధాని మాష్టారు, నిష్క్రమించారా వూరి నుంచి. కారణ మెవ్వరికీ తెలియదు–ఒకే వొకవ్యక్తికి తప్ప—

* * *

దాసు-సరోజల ప్రేమకలాపంలో యదార్థ స్థితిని బయటపెట్టి చాల సహాయం చేసింది సుశీలమ్మగారు.

కాని ప్రతిఫలం లేనిది చీపురుపుల్లైనా అక్కడనుండి యిక్కడి పెట్టే మన స్తత్వం కాదామెది. దాసుకు చేసిన సహాయానికి ప్రతిఫలాన్ని ముందే ముట్టచెప్పాలని పట్టుపట్టి సెగ్గించుకొంది. ఒంటరి జీవితాన్ని అనుభవిస్తున్న మాష్టారిని మనసా, వాచా వూహింపరాని, వుచ్చరింపకూడని కోరిక కోరి, ఏనాడో దూరమైన యిహలోక వాంఛను తీర్చుకొంది మాష్టారి నుండి. అవధానిగారూ స్వార్థంతో గాని, మనసును అదుపులో పెట్టుకొన లేక గాని యిలాంటి పని చేయలేదు. కేవలం పరోపకార చింతతోనే లేమంటే దాసు సమస్యను, సమస్య